చెత్త తిప్పలు తప్పేది ఎప్పుడో

- ఆలేరు మున్సిపాలిటీలో డంపింగ్‌యార్డు లేక ఇబ్బందులు
- రోడ్ల పక్కన, పెద్దవాగులో చెత్త పారబోస్తున్న సిబ్బంది



ఆలేరు పెద్దవాగులో పారబోసిన చెత్త



కొలనుపాక రోడ్డు వెంట పేరుకుపోయిన చెత్త

ఆలేరురూరల్ : ఆలేరు మునిసిపాలిటీలో డంపింగ్ యార్డ్ లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆలేరు మున్సిపాలిటీగా ఏర్పడి ఐదేళ్లు కావొస్తున్న నేటికీ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయలేదు. దీంతో మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తను రహదారుల పక్కన.. పట్టణ శివారులో ఉన్న పెద్దవాగులో పారబోస్తున్నారు. డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

2.4మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ

ఆలేరు మున్సిపాలిటీలో 12వార్డులున్నాయి. సుమారు 5530 నివాస గృహాలు 22,725 మంది జనాభా ఉన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 2.4మెట్రిక్ టన్నుల తడి, పొడి చెత్తను సేకరిస్తున్నారు. కాగా మున్సిపాలిటీ పరిధిలో డంపింగ్ యార్డు లేకపోవడంతో సేకరించిన చెత్తను తీసుకెళ్లి పట్టణ శివారులోని పెద్దవాగులో, రోడ్ల పక్కన పడేస్తుండడంతో రోడ్డు వెంబడి చెత్త గుట్టలుగా పేరుకుపోతోంది. చెత్తను పందులు రోడ్డుపైకి లాగడం, వర్షం వచ్చినప్పుడు అది చిత్తడిగా మారడంతో వాహనాలు జారి పడిన సంఘటనలు ఉన్నాయి. దీనికి తోడు చెత్తకు నిప్పు పెట్టిన సమయంలో పొగ వ్యాపించి దగ్గరలో నివసించే ప్రజలు అవస్థలు పడుతున్నారు. చెత్త కుప్పల వద్ద పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని దోమలు పెరిగి అనారోగ్యానికి గురైతున్నామని పలువురు వాపోతున్నారు.

స్థల సేకరణే అసలు సమస్య..

డంపింగ్ యార్డు నిర్మాణానికి స్థల సేకరణ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. డంపింగ్ యార్డు నిర్మాణానికి మొదటగా తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో స్థలాన్ని గుర్తించారు. కాగా అక్కడున్న పాఠశాల విద్యార్థులు, స్థానికులు వ్యతిరేకించారు. ఆ తరువాత ఎస్సీ కాలనీ సమీపంలో ఎర్రకుంట వద్ద డంపింగ్ యార్డు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇక్కడున్న రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో సాయిగూడెం సమీపంలో 844 సర్వే నంబర్‌లో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలానికి చేరుకోవడానికి సరైన దారి లేకపోవడంతో డంపింగ్ యార్డు నిర్మాణ పనులు జరగడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపాలిటీలో డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మున్సిపాలిటీ వార్డుల్లో చెత్త పోరుకపోయి కాలనీలో దోమలు విజృంభిస్తున్నాయి. వార్డులోకి చెత్త సేకరణకు వాహనాలు సరిగా రావడం లేదు. ఫాగింగ్ చర్యలు చేపట్టడం లేదు. మురికి కాల్వ నుంచి తీసిన చెత్తను రోజులు తరబడి అలాగే ఉంచుతున్నారు. డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి చెత్త, చెదారం లేకుండా చూడాలి. చెత్తను పెద్దవాగులో పారబోస్తుండడంతో వాగు కలుషితం అవుతుంది.

– శ్రీనివాస్‌రెడ్డి, ఆలేరు మున్సిపాలిటీ

డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తాం



డంపింగ్ యార్డు నిర్మాణం కోసం రామసముద్రం పక్కన రెండకరాల స్థలం కేటాయించాం. కానీ సరైన దారి లేకపోవడంతో డంపింగ్ యార్డు ఏర్పాటులో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. రెవెన్యూ అధికారులతో మాట్లాడి దారికి సహకరించేలా చూడాలని కోరుతాం. వార్డుల్లో ఎక్కడిపడితే అక్కడ చెత్తను వేయకుడదని ఆదేశాలిచ్చాం.

– లక్ష్మి, మున్సిపల్ కమిషనర్, ఆలేరు

క్లుప్తంగా

పురాతన శివలింగం పునః ప్రతిష్ఠాపన పూజలు



పూజలు నిర్వహిస్తున్న పురోహితులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని గాంధీపార్క్‌లో భూమిలో కూరుకుపోయిన పురాతన శివలింగాన్ని బయటికి తీసి పునఃప్రతిష్ఠాపించేందుకు సోమవారం మున్సిపల్ కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, చైర్మన్ సతీమణి వెన్‌రెడ్డి సంధ్య, శివాజీ యూత్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, స్థానికులు ఊడుగు వెంకటేశం, ఊడుగు మల్లేష్, కాసుల వెంకటేష్, వరగంటి రాజేందర్, పెద్ది సుధాకర్‌శర్మ, ఆదిమూలం శంకర్, నర్సింహ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం పవిత్రమైంది

భువనగిరి : భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. సోమవారం ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో సంవిదాన్ గౌరవ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి 24 వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో సంపర్క్ బీఆర్ అంబేద్కర్ సేవలు, రాజ్యాంగం పట్ల బీజేపీ నిబద్ధత అనే అంశంపై ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, నాయకులు నర్ల నర్సింగ్ రావు, పట్నం కపిల్, డీఎల్ఎస్ గౌడ్, మాధురి, కిషన్‌నాయక్, బుగ్గ దేవేందర్, అచ్చయ్య, శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, కోటేష్, సురేష్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: మండల కేంద్రంలో సోమవారం వీరశైవ లింగాయత్ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొన్నె రమేష్, గౌరవ అధ్యక్షుడిగా శివ శంకు కోటేశ్వర్, ఉపాధ్యక్షుడిగా అంబేద భవానందం, ప్రధాన కార్యదర్శిగా బద్ద అమర్‌నాథ్, సహాయ కార్యదర్శులుగా లింగాపురం నాగేందర్, కనకంటి నగేష్, కోశాధికారిగా అలూరి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులుగా బద్ద వైద్యనాథ్, విభూతి మురళి, సోషల్ మీడియా, లీగల్ అడ్వైజర్‌గా కనకంటి సోమేష్, కార్యనిర్వాహణ పర్యవేక్షకులుగా అంబేద రాజేష్, యాలాల సోమేష్, కొన్నె అరుణ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిలుగు అడివప్ప, కడపల సాంబయ్య, ఇమ్మడి మల్లప్ప, నంకూరి వీరకుమార్, ఆకుల కోటేశ్వర్ పాల్గొన్నారు.

సభ్యత్వ కార్డులు అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం సభ్యత్వ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కుంట్ల అమరేందర్‌రెడ్డి, గడసంతుల మధుసూదన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్, ఆనంద్, కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, జాలిగామ రామ్మోహన్, ఎంఈఓ గోలి శ్రీనివాసులు, ఉదయ, వేణుగోపాల్ ,సురేందర్‌రెడ్డి ఉష తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలి

భువనగిరిటౌన్ : రాష్ట్రంలో కొత్త జిల్లాల ప్రాతిపదికన గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్లు ఏర్పాటు చేసి ఏకకాలంలో సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరిలోని వృత్తిదారుల కార్యాలయంలో జీఎంపీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, బుగ్గ చంద్రమౌళి, కొండె శ్రీశైలం మద్దెపురం బాలనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం

భువనగిరిటౌన్ : ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ ప్రారంభించారు. అనంతరం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన ఉత్తరాన్ని పోస్టు చేసినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు గాలయ్య, లింగస్వామి, మహేష్, శ్రీకాంత్, శివ, నర్సింగ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మదర్ డెయిరీని కాపాడుకునేందుకు ఉద్యమిస్తాం



మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: మదర్ డెయిరీ ఆస్తులు అమ్మితే ఊరుకునేది లేదని మదర్ డెయిరీని కాపాడుకునేందుకు ఉద్యమిస్తామని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థకు ఉన్న ఆస్తులను అమ్మితే అందులో పని చేసే పాడి రైతులు, ఉద్యోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మదర్ డెయిరీ ఆస్తులు కాపాడుకునేందుకు పాడి రైతులతో కలిసి కోర్టును ఆశ్రయిస్తామన్నారు. గతంలో 95వేల లీటర్ల పాలు మార్కెటింగ్ చేస్తే.. ఇప్పుడు 45వేల లీటర్లకు పడిపోయిందన్నారు. కాంగ్రెస్ అసమర్థతతోనే పాల మార్కెటింగ్ పడిపోయిందని విమర్శించారు. మదర్ డెయిరీకి రూ.100కోట్ల గ్రాంట్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, నాయకులు కర్రె వెంకటయ్య, మిట్ట వెంకటయ్య, జశ్వంత్, గుండగంటి బాబురావు, ముక్కెర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన



రాజాపేట : చల్లూరులో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

రాజాపేట : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం మండలంలోని చల్లూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వసంత, ఉపాధ్యాయులు వీరభద్రం, సత్తిరెడ్డి, రాజు, రమేష్, నామ్‌దేవ్, కృష్ణవేణి, వరలక్ష్మి, సుశీల, సారంగపాణి పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

రామన్నపేట : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవికుమార్ డిమాండ్ చేశారు. దాడిని నిరసిస్తూ సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పాఠశాలల్లో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయా కార్యక్రమాల్లో సిలువేరు అనిల్ కుమార్, బాసరాజు యాదగిరి, మంకాల కుమారస్వామి, త్రివేణి ప్రసాద్, లలిత, నీలం శేఖర్, మట్టారెడ్డి, జగదీశ్వరాచారి, జహంగీర్, రవిందర్, కట్ట కృష్ణ, రేవతి, మంజుల, మనోహర్, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, గణేష్, అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



మోత్కూరు : దాచారంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మోత్కూరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ గుర్రం కవిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించేందుకు రూ.2 లక్షలు మున్సిపల్ నిధులు కేటాయించాలని అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని పెద్దచెరువు వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని దాచారం గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరతానన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ బాలాజీ, సీడీపీఓ జ్యోత్స్న, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ జ్యోతి, ప్రత్యేక అధికారి మోతిలాల్ , వంగాల సత్యనారాయణ అవిశెట్టి అవిలుమల్లు, పైళ్ల సోమిరెడ్డి, గుండగోని రామచంద్రు, బద్దం నాగార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తాం

అడ్డగూడూరు : అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో ఎంఆర్‌ఈజీఎస్ నిధులు రూ.12 లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ కేంద్రం నూతన భవన నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ జోత్స్న, అంగన్‌వాడీ సూపర్వై జర్ మధురమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, మార్కెట్ డైరెక్టర్ లింగాల నర్సిరెడ్డి, జిల్లా నాయకులు ఇటికాల చిరంజీవి, నిమ్మనగోటి జోజి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003–04 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు పట్టాభిరామారావు, ఎం.ఆంజనేయులు, మల్లీశ్వరి, బి. అంజయ్య, వెంకటయ్య, యాదగిరి, రంగయ్య, భీమిడి మోహన్‌రెడ్డి, బిక్కు, కేఎల్‌ఎం చార్యులు, దేవేందర్‌రెడ్డి, పార్థసారథి, శివజ్యోతి, కమలాదేవి, వెంకటముత్యాలు, విజయ, బొడ్డు ముత్యం, మత్స్యేందర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిరంజీవి, మహేందర్, కిషోర్, శ్రీను, ఊదరి రవి, కిషోర్, సురేష్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో రూ.60 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. వేసవిలో తాగునీటికి ఇబ్బంది కాకుండా రూ. 5లక్షల నూతన మోటార్లు, వాటర్ పైప్‌లైన్ మరమ్మతులకు రూ.5 లక్షలు, అవసరమైనచోట నూతన బోరు బావులకు మోటార్ల ఏర్పాటు చేసేందుకు రూ.10లక్షలు, శానిటేషన్ నిర్వహణకు రూ.15లక్షలు, శ్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పనకు రూ.10లక్షలు, డ్రైనేజీ నిర్మాణానికి రూ. 15 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, భోగ భానుమతివిష్ణు, మోటె రజిత రాజు, కుడికాల అఖిలబలరాం, దేవరాయ కుమార్, కోఆప్షన్‌సభ్యులు జల్డి నర్సింహ, నుస్రత్‌షరీఫ్, సయ్యద్ అజ్జు, మేనేజర్ నిర్మల పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి



భూదాన్‌పోచంపల్లి : కప్రాయిపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



ఆత్మకూరు(ఎం) : అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గంగాధర్



వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి



యాదగిరిగుట్ట రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కప్రాయిపల్లి గ్రామంలో జరుగుతున్న పథకాల సర్వేను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నుంచి నిర్వహించనున్న గ్రామ సభలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభల్లో వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను స్వీకరించాలని అన్నారు. సమావేశంలో డీపీఓ సునంద, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, ఎంపీడీఓ భాస్కర్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంపీఓ మాజిద్, ఆర్‌ఐలు వెంకట్ రెడ్డి, నర్సింహారెడ్డి, సర్వేయర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజలకు వివరించాలి

రామన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలను గ్రామసభల్లో వివరించాలని అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామసభల్లో ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. రేషన్ కార్డుల కోసం వచ్చే దరఖాస్తులను స్వీకరించి పరిశీలన చేయాలన్నారు. వివిధ పథకాలకు సంబంధించిన జాబితాల్లో అర్హులపేర్లు తప్పక ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ సి.లాల్ బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, ఏఈలు గాలయ్య, రాఘవ వ్యవసాయాధికారి ఎజాజ్‌అలీ ఖాన్, ఎంపీఓ రవూఫ్‌అలీ, ఆర్‌ఐ శోభారాణి, రాజేశ్వర్, సర్వేయర్ సోని ఎఈఓలు శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సాగు యోగ్యమైన భూములకే రైతు భరోసా

ఆత్మకూరు(ఎం) : సాగు యోగ్యమైన భూములకే రైతు భరోసా వర్తిస్తుందని అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జరుగుతున్న సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రాములు నాయక్, డీటీ షఫియుద్దీన్, ఆర్‌ఐ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలు పకడ్బందీగా నిర్వహించాలి

వలిగొండ : సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించే గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం , ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఎస్సై యుగంధర్,ఎపిఓ కేథారీశ్వర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఎంపీఓ సలీమ్, ఏఓ సుధారాణి పాల్గొన్నారు.

మోత్కూరు : గ్రామ సభలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, మోత్కూరు మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సభల సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ డి.బాలాజి, తహసీల్దార్ కె.రాంప్రసాద్, ఎస్‌ఐ డి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని నోడల్ అధికారి జ్యోతి కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, తహసీల్దారు శ్రీనివాసరావు, ఎంపీఓ శ్రీమాలిని, ఇరిగేషన్ డీఈఈ కవిత, ఏవో దుర్గేశ్వరి, ఎంపీఓ శ్రీలక్ష్మి, ఏఈ రామారాజు, ఏఈఓ మౌనిక రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

చౌటుప్పల్ రూరల్: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమవుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శికి గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యుడు చింతల సుదర్శన్, నాయకులు ఆదిమూలం నందీశ్వర్, చింతపల్లి నర్సిరెడ్డి, చెరుకు లక్ష్మమ్మ, గడగోట్టి జంగయ్య, చెక్క శ్రీనివాస్, చెరుకు రమేష్, చిమకండ్ల శ్రీరాములు, తీగుళ్ల శ్రీనివాస్, మాంద్ర కోటయ్య, ప్రసాదం కృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

యాక్టివిస్ట్ సొసైటీ మండల అధ్యక్షుడిగా బాబు

రాజాపేట : సమాచార హక్కు చట్టం యాక్టివిస్ట్ సొసైటీ మండల అధ్యక్షుడిగా మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన అవదూత బాబును నియమిస్తూ సోమవారం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు భాషగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి



నిరాహార దీక్షలో పాల్గొన్న ఆర్టిజన్ ఉద్యోగులు

భువనగిరిటౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టిజన్స్ ఉద్యోగులు సోమవారం భువనగిరి పట్టణం లోని ఎస్ఈ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షలో జిల్లా చైర్మన్ బక్కనగారి బాలరాజ్ కన్వీనర్ హైమత్, కో చైర్మన్ చిలువేరు విజయ్ కుమార్, అప్పిడి రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేష్, శ్రీను, సైదులు, నరేష్, నరసింహస్వామి, తనీష్ పాల్గొన్నారు.

గట్టు మైసమ్మ ఆలయంలో పూజలు

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని గట్టు మైసమ్మ ఆలయంలో జెడ్పీ మాజీ చైర్మెన్ ఎ లిమినేటి సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, మాజీ ఎ మ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

భువనగిరిటౌన్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ ఎస్ పట్టణశాఖ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం భువనగిరి మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్ కుమార్, నాయకులు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ఖజా అజీముద్దీన్, దిడ్డికాడి భగత్, పంగరెక్క స్వామి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, చేన్న మహేష్, కుశంగల రాజు, తుమ్మల పాండు, కో ఆప్షన్ సభ్యులు అఫ్జల్, బర్రె రమేష్, తాడూరు భిక్షపతి, ఇక్బాల్ చౌదరి, కాజం, బబ్లు, ఇస్మాయిల్ లక్ష్మ ణ్ సుభాష్, రహీం, నయీమ్, శాగంటి నరసింహ పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

సంస్థాన్ నారాయణపురం: మండలంలో సంతు సేవాలాల్ మందిరం, బంజారా భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ బంజార సేవ సంఘం జిల్లా ఆధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరెంటోత్ భిక్షపతినాయక్, బంజార సేవ సంఘం నాయకుడు శ్రీరామ్‌నాయక్‌లు సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెరుకు సత్తయ్య ఇటీవల మృతి చెందాడు. రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మృతుడి కుటుంబానికి రూ. 20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ ఎంఏ.ఖయ్యూం, ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్ల నర్సింహ, నాయకులు సందగళ్ల సతీష్, చెరుకు లింగస్వామి, చెరుకు పాండు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలపరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన గ్రామ కారోబార్ పులిమామిడి అంజయ్య ఇటీవల మృతిచెందాడు. సోమవారం రేఖ ఫౌండేషన్ చైర్మన్ బోయినపల్లి రేఖ మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పోరెల్ల విప్లవకుమార్, రంజిత్, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఎం

రామన్నపేట : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి నగేష్, నాయకులు శానగొండ వెంకటేశ్వర్లు, పావిరాల మత్స్యగిరి, ఎర్ర రవిందర్, కాటమయ్య, దండిగ నర్సింహ, బైకాని నర్సింహ, కల్లూరి జంగయ్య, సాగర్ల శేఖర్, పొట్లచెర్వు నాగయ్య, ఆకిటి శ్రీను, గుణగంటి మల్లేశం, రాము నవీన్, నర్సింహ, ఉపేందర్, నాగరాజు, వెంకన్న ప్రశాంత్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆలేరురూరల్ : అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం పట్టణ అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వడ్డెమాన్ బాలరాజు, యాదగిరి, నరేష్, మల్లేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

భువనగిరిటౌన్ : పట్టణంలోని 3,4వార్డుల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సోమవారం చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కౌన్సిలర్లు చింతల కిష్టయ్య,నాయిని అరుణ, డీఈ కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



రాజాపేట : మండల ఎస్‌ఐగా ఎస్ సాయికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలన్నారు.